10 లక్షల రూపాయల భాగ్యలక్ష్మి బంపర్ బహుమతి
అతిసునాయాసంగా మీరే చేజిక్కించుకుంటారు!
బంపర్ బహుమతి :
రూ.10,00,000 (అన్ని సిరీసులకు చెల్లు)
5 మొదటి బహుమతులు రూ. 1,00,000/- ఒక్కొక్కటి
మొత్తము బహుమతుల విలువ: రూ. 23,00,000.
బహుమతుల మొత్తము: 67,686
త్వరపడండి! నేడే మీ టికెట్ కొనండి!
టికెట్ ఖరీదు: రూ. 2/-
పోల్ పెట్టింగ్ ఏజెంట్లు:
ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, 5-10-174, పత్తే దైదాన్ రోడ్, హైదరాబాద్-500 004.
ఎం.వి.ఎస్.ప్రసాదరావు, IAS, డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్స్ మరియు డైరెక్టర్ ఆఫ్ స్టాల్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, 104-B95/2/1, ఎమిగార్డెన్, హైదరాబాద్-500 004.
"జాతీయ పొదుపు మొత్తాలలో పెట

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు (1938 - 1972)

గంటల పంచాంగం

శ్రీ దుర్మతి నామ సం. భాద్రపద శుద్ధ పాడ్యమి
1981 వ సం. ఆగస్టు 30 ఆదివారం శుద్ధ పాడ్యమి రా. 8—07, పూర్వాషాఢ రా. 10—15, శేషవర్జ్యం 7—28 కు, వర్జ్యం తె. 5- 47 కు.
1981 సం. ఆగస్టు 31 సోమవారం శుద్ధ విదియ రా. 8—32, ఉత్తర ఫల్గుణి రా. 11—22, శేషవర్జ్యం 7- 27 కు.

[illegible] యొవరించిన వరవర యుమీయము [illegible] మవంబునకగు [illegible] పేయుకునికి వరాయణము పరమ ధర్మపథములకెల్లన్
[మహాభారతము[

[illegible] నామ సం. భాద్రపద శుద్ధ పాడ్యమి ఆదివారం

[illegible]పాడు, విశాఖలో ప్రతిపక్షాల విజయం

[illegible]పాడు, విశాఖపట్టణం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ ఇందిరా పార్టీ ఘోరపరాజయం పొందడం ఎంత ఆశ్చర్యమో, విజయవాడలో భారతీయ కమ్యూనిస్టు పార్టీలు, విశాఖలో భారతీయ జనతా పార్టీ విజయాన్ని సాధించడం అంతే ఆశ్చర్యం. విజయవాడలో ఒకప్పుడు బలంగా ఉన్నా, చీలికలవల్ల తరువాత బలహీనమయిన కమ్యూనిస్టు పార్టీలు, విశాఖలో ఎప్పుడూ బలం లేని భారతీయ జనతా పార్టీ ఇప్పుడు అధికారంలోనికి రాబోతున్నాయి. ఈ రెండు పట్టణాలు కార్పొరేషన్‌లుగా మారినతర్వాత ప్రప్రథమంగా ఎన్నికలు జరగడం వల్ల యీ ఫలితాలకు మిగిలిన పురపాలక సంఘాల ఎన్నికలకు లేని ప్రాధాన్యత ఏర్పడింది. ఈ ఫలితాలలో మరింత ఆశ్చర్యం కలుగజేసే విషయం విశాఖలో భారతీయ జనతా పార్టీ ఇతరుల మద్దతులేకుండా పార్టీగా పోటీ చేసి విజయాన్ని సాధించడం. ఈ విజయం ఈ పార్టీకి రాష్ట్రంలోను, దక్షిణాదిలోను మంచి ఊతం ఇవ్వవచ్చు. విశాఖలోని 50 స్థానాలలో ఈ పార్టీకి 24 సీట్లు, ఈ పార్టీ బలపరచిన ఇండిపెండెంటుకు ఆరుసీట్లు లభించాయి. విజయవాడలో సి.పి.ఐ., సి.పి.ఎం., జనతా లోక్‌దళ్‌లతో ఏర్పడిన మిత్రపక్షాలకు 45 స్థానాలలో 28 లభించాయి. కాంగ్రెస్ (ఇందిర) విశాఖలో 50 స్థానాలకు పోటీ చేయగా 8 స్థానాలు, విజయవాడలో 42 స్థానాలకు పోటీ చేయగా కేవలం 7 స్థానాలు మాత్రం గెలుచుకుంది. విజయవాడలో సి.పి.ఐ. 19 స్థానాలకు పోటీచేసి 19 స్థానాలను గెలుచుకుని అతి పెద్ద పార్టీగా వచ్చింది; మార్క్సిస్టు పార్టీ 9 స్థానాలకు పోటీచేసి అన్నిటిని గెలుచుకుంది. ఇటీవలనే జరిగిన పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తుల ఎన్నికలలోను, పురపాలక సంఘాల ఎన్నికలలోను ఘన విజయాన్ని సాధించిన కాంగ్రెస్ ఇందిర కార్పొరేషన్ ఎన్నికలలో ఘోరంగా పరాజయం పొందినదని ఎవరూ ఊహించలేదు. ఫలితాలు తెలిసిన తర్వాత విజయం పొందినవారు హర్షం ప్రకటించడం, ఓడిపోయిన వారు ఏవో కారణాలు చెప్పడం మామూలుగా ఈ విషయమై కాంగ్రెస్ (ఇందిర) వారు ఆత్మపరిశీలన చేసికోవలసియుంది. ప్రతిపక్షాలు అనుసరించిన వ్యూహాత్మక ధోరణి, స్థానిక సమస్యల ప్రభావం, వ్యక్తుల ఎలుకుబడి మొదలయిన కారణాలు ఎలా ఉన్నా ఓడిపోయిందనే ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఇందిర పార్టీ టికెట్లు లభించని వారంతా ఇండిపెండెంట్లుగా పోటీ చేశారని కూడా ఆయన దెప్పారు. ఈ పార్టీ ఓడిపోవడానికి పార్టీలోని ముఠాతగాదాలను ఒక ప్రధాన కారణంగా పేర్కొనవచ్చు. అయితే యీ ఎన్నికలలో స్థానిక సమస్యల ప్రభావం ఎప్పుడూ ఉంటుంది. కాంగ్రెస్ ఓటమికి నిత్యావసర వస్తువుల కోసం పౌరులు పడుతున్న అగచాటును మరో ముఖ్యమయిన కారణంగా పేర్కొనవచ్చు. ఎప్పుడూ శ్రీమతి ఇందిరాగాంధీని బలపరచే మహిళలు ఈ మారు ఆమె పార్టీకి వ్యతిరేకంగా ఓటు చేశారని నిస్సందేహంగా చెప్పవచ్చు. విశాఖలో మహిళల స్థానాలలో కూడా బి.జె.పి వారు గెలుపొందటమే యిందుకు తార్కాణం. ఈ ఓటమిని గురించి కాంగ్రెస్ వారు నిరాశ చెందకుండా, యీ ఫలితాలను గుణపాఠంగా తీసికొని వ్యవహరిస్తే పార్టీకి ప్రయోజనం ఉంటుంది. ముఖ్యమంత్రి చెప్పిన విషయాలను బట్టి పార్టీలో క్రమశిక్షణ బాగా లోపించిందని స్పష్టమవుతోంది; అదీగాక ప్రజలతోనూ, ప్రజా సమస్యలతోనూ కూడా కాంగ్రెస్ కార్యకర్తలు సన్నిహిత సంబంధాలు పెట్టుకోవడం లేదన్న అభిప్రాయం కూడా ప్రజలలో బాగా ఉంది. వ్యక్తిగత ప్రయోజనాల కోసం పొరుగు బలిచేసే ధోరణి యిదివరలో కన్నా ఎక్కువయినట్లు కనిపిస్తుంది. ఈ ధోరణుల నన్నిటిని నాయకులు అరికట్టగలగాలి. విజయవాడ, విశాఖ పట్టణాలలో తమ పార్టీకి వచ్చిన ఓటమి కారణంగా హైదరాబాదు నగర పాలక సంఘం ఎన్నికలను వాయిదా వేసే ప్రశ్న లేదనీ, ఇదివరలో నిర్ణయించినట్లు యీ ఎన్నికలు నవంబర్ 9 న జరుగుతాయని ముఖ్యమంత్రి ప్రకటించడం ముదావహం.

లోక్‌సభలో హేమమాలినిపై అధిక ప్రసంగాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 29 : ఆదాయంపన్ను మినహాయింపులో హిందీ సినిమా నటి హేమమాలినిపై చాలా చర్చ జరిగింది. సినీ ఆర్టిస్టులను ఆదాయం పన్ను చట్టాల పరిధి నుండి తప్పించకూడదని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ (ఐ) అబ్బరి శ్రీ వంశోక్ష మాట్లాడుతూ హేమమాలిని నటించిన ఒక సినిమా థియేటర్ ఎందుకు అందువల్ల ఆమెకు ఆదాయంపన్ను పరిధిలో ఇబ్బంది పెట్టే అవసరం లేదని అన్నారు. "నీవు హేమమాలిని భక్తుడవా!" అని లోక్‌సభ ఉపాధ్యక్షుడు శ్రీ పి.ఎం.సయీద్ వెంటనే అడిగారు.

విషవలయంలో చిక్కిన నేటి విద్యారంగం

విభిన్న రంగాల సర్వతోముఖాభివృద్ధికి, మూలాధారమయిన విద్య పంచించే, విద్యారంగం అనేక సమస్యలతో కూడుకొని విషవలయంలో చిక్కుకుంటోంది. మనవలికరం గం అయిన విద్యారంగానికి అందరూ అంటీ అంటనట్లుగా ప్రాధాన్యత నిస్తున్నారు. అంటే అతిశయోక్తి కాదు. మారుతున్న జ్ఞానాన్ని ఈనాటి విద్య ఇమడిపించలేకున్నందా అన్న సందేహము పొడ మానుతుంది. ఈ రంగంలో శిక్షణ పొందినవారే లక్ష్మి రంగాలలోనూ ప్రవేశిస్తారని అందరికీ తెల్సు. కాని అందరు, ఈ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారంటే తప్పుకాదు. ఈ రంగం విషవలయంలో చిక్కుకుని, నిత్యతతో కూడుకొన్న అభివృద్ధిని కోల్పోయింది. అంటే ఈ రంగం అభివృద్ధి చెందలేదని, విస్తరించలేదనికాదు. ఈ అభివృద్ధిలో నిత్యత, ప్రమాణాల లోపించినవి. ఇది ఏ రంగానికి మంచిదికాదు. కీలకమయిన ఈ రంగం సమస్యలతో కూడుకొని, విషవలయంలో చిక్కుకుపడడానికి పదుశక్తులు పని చేస్తున్నాయి. ఈ పరిస్థితిలో ప్రతికేక్ష, శక్తి వంచనలేకుండా ఈ రంగాన్ని విషవలయంలో వుంచటానికి ప్రయత్నిస్తున్నారు అన్నాత్పు లేదు. ఈ పదు శక్తులు 1 విద్యార్థులు, 2 బోధనా సిబ్బంది, 3 ప్రభుత్వము, 4 రాజకీయశక్తులు 5 తల్లి-దండ్రులు ఒక్కో శక్తిని విపరంగా పరిశీలిస్తే మనకు నేటి ప్రధానం ఎలా వుందో తెలుస్తుంది.



విద్యార్థులు

1 విద్యార్థులు :—ఈ తరం విద్యార్థులు, అనేక పూర్తితులై పరిస్థితులను అవగాహన చేసుకునే శక్తి లేక, ఏదిమంచి, ఏది చెడు అనే విచక్షణ లోపించినవారు. అంటే పరిశీలనా శక్తి లభించిన విద్యార్థి తరం. ఎక్కువ శాతం విద్యార్థులు, అవసరమయిన, తమకు సంబంధంలేని, సమస్యల పట్ల వ్యతిరేకతను సమ్మెలద్వారా తెలుపడం, విద్యాలయాలందే వూర్యాభావ లేకపోవడం, బోధనా సిబ్బంది అంటే గౌరవభావం లేకుండా ఉండడం, విద్యాలయాలు అందించే విద్యకన్న, హోదాను, అవ్యక్తి అందాన్ని ఆస్వాదించడం ముఖ్యమని అనుకునే తరానికి ఎక్కువమంది విద్యార్థులు చెందుతారు. మత, ప్రాంత జాతీయ, రాజకీయ శక్తులకు తలవంచి పర్గాలుగా విభజింపబడి కృత్యమను కోల్పోతున్నారు. వర్గ పోరాటాలకు అవకాశమిస్తున్నారు. తమ విద్యకు, విద్యాలయాలకు సంబంధించిన పాఠ్యాంశాలను నిష్పాక్షత పరచమని, క్రొత్తవి ప్రవేశపెట్టమని, పనిదినాలను కుదించమని, పరీక్షలను పక్రమంగా నిర్వహించి ఫలితాలను సకాలంలో ప్రకటించమని, విద్యాబోధకులు తక్కువ అయినప్పుడు వారిని నియమించమని కోరడం, విద్యాలయాలలో ఆ పేరు తగిన వాతావరణాన్ని సృష్టించే చర్యలను వారు చేపట్టినట్లయితే, అని నిర్మాణాత్మక కార్యక్రమాలలో, విద్యారంగం పటిష్టమైన పునాదితో, అభివృద్ధి చెందుతుంది. కాని, వీటి సంబంధంలేని సమస్యలను గురించి కొన్ని రాజకీయ శక్తులకు లోబడి సమ్మెలు సాగించడం, రవాణా సౌకర్యాలను తుంచి పెట్టడం, వార్తా సౌకర్యాలను నాశనం చేయడం, విద్యాసంస్థలను ధ్వంసంచేయడం, ఉపాధ్యాయులను అగౌరవ పర్చటం, మొదలయినవి, వారి భవిష్యత్తును నాశనం చేయడం కాకుండా ఈ రంగాని కున్న పవిత్రతను పోగొట్టుతుంది. ఈనాటి విద్యార్థులు అలోచనుంది, పై చర్యలకు ప్రాధాన్యనిస్తూ, విద్యారంగానికి, ఒక విప్రమమన్యను సృష్టిస్తున్నారు.

పరీక్షలు ముందు అంచోళ్ళు పడకపోగా, తప్పుడు పద్ధతుల ద్వారా, ఉత్తీర్ణులవుతామన్న ధీమాగలవారు ఈ నాటి విద్యార్థులలో కొంత మంది ఉన్నారు. వీరి ఈ ప్రవర్తనకు' వారిలక్ష్య, నిరాశాజనకమయిన భవిష్యత్తు, మొదలయిన అంశాలు కార్యమని, కొందరు సమర్థించవచ్చు. విద్య నభ్యసించిన అందరు ఉద్యోగాలవేదే ఆధారపడి తమ జీవన బృతిని సాగించడం లేదన్న సత్య సత్యాన్ని మనవిద్యార్థులు గమనించాలి. విద్య, ఏ రంగంలో, ఏ వృత్తిని చేపట్టినా, దాన్ని విజయవంతంగా, సమర్థవంతంగా నిర్వహించడానికి తోడ్పడుతుందన్న నిజం గ్రహించాలి. తమలో వుంచే, వివిధ రంగాలలోని, నిపుణులు ఉద్భవిస్తారన్నది వారు తెల్సుకోవాలి.

బోధనా సిబ్బంది

ఈ దుస్థితికి, కొంత వరకు బోధనా సిబ్బంది కూడా బాధ్యత వహిస్తారు. తాము బోధించే విషయంపై సమగ్రమైన, పరిపూర్ణమయిన నాలెడ్జి లేక, ఏదో చెప్పాలి వచ్చిందా అన్నభావంతో విద్య బోధన చేసే సిబ్బంది కొంతమంది ఉన్నారు. ఈ వారి విధానం, విద్యార్థులకు విస్తారమయిన జ్ఞానాన్ని అందిచటానికి అవకాశమివ్వదు. వీరంతంత వరకు విద్యార్థులకు, తమకున్న జ్ఞాన సంపదను పంచి పెట్టడానికి, ప్రయత్నిస్తూ, వారి బుద్ధికుశలతను, జ్ఞానాన్ని పెంచే విషయాలను గురించి బోధించాలి. తమ వద్ద చదువుతున్న విద్యార్థులు, ఏ దశలో ఉన్నారో, అప్పుడప్పుడూ, పరీక్షాపద్ధతి ద్వారా గాని మరే ఇతర పద్ధతుల ద్వారా కాని తనిఖీ చేస్తుండాలి. వెనుకబడిన విద్యార్థులకు సరియైన పరితీరో బోధించి, వారు కూడా అభివృద్ధి చెందేట్లు చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై వుంది. విద్యార్థులకు, మార్గదర్శకులుగా వుండాలికాని, వారి దుర్మార్గానికి, దుష్ప్రవర్తనకు, ఉదాహరణంగా వుండరాదు. విద్యార్థులలో వైవుమించి రెస్పాన్స్ లేదని, వారికి, విద్య అక్కర్లేదని, విద్యపట నిర్లక్ష్య భావంతో చూస్తుండటంవలన వేం ఆ విధంగా ఉన్నామని కొంతమంది అధ్యాపక సిబ్బంది అనవచ్చు. విద్యార్థులలో, ఆ చులకనభావాన్ని ఆ దురభిప్రాయాలను తొలగించాల్సిన బాధ్యత ఉపాధ్యాయ వర్గం మీద ఉంది. వారిని విద్యపట్ల శ్రద్ధ కలిగించేట్లుచేసే ప్రయత్నంలో, ఉపాధ్యాయుల పాత్ర ఎంతయినా వుంది. ఎన్నోవిధాల ప్రయత్నం చేసినా దారికి రాని విద్యార్థులను గురించి విస్మరించవచ్చు. కాని, కొంతమంది మంచి విద్యార్థులలోపాటు అదనంగా మరికొంత మంది, ఆ ప్రయత్నాల వలన మార్పుచెందిన మంచి విద్యార్థులుగా మారే అవకాశం ఉంటుంది. ఈ నాటికి తగినట్లుగా విద్యా బోధన చేయాలి. ప్రస్తుత, విషయాలను ఆసక్తికరమయినవి, వారి జ్ఞానాన్ని పెంచే విషయాలను బోధించి, చెప్పాలి. క్విజ్, క్విజ్ పర్యటనలు, మొదలయిన ఆకర్షణీయమైన పద్ధతుల ద్వారా విద్యార్థులలో ఉత్తేజాన్ని కల్పించే రీతిలో విద్యాబోధనజరగాలి. విద్యార్థులు—ఉపాధ్యాయుల మధ్య సత్సంబంధాలు నిర్మాణమైతే, విద్యారంగం విషవలయం నుండి బయట పడ్డుందనటంలో అతిశయోక్తి లేదు.

(ఇంకా వుంది)

— ఇ. సద్గురు

[illegible]

హోమియోపతి

ఆర్య, 19.8.81 న తేదీన మీ దినపత్రికలో డా. వి. సంజీవకుమార్‌గారు "హోమియోపతి వైద్యమీద అపోహలు" అనే ఒక వ్యాసాన్ని ప్రచురించి ఆంధ్ర హోమియోపతి వైద్యులకన్ని పరలోక నూరు కున్న తెగబడుటకు చేసిన చిన్న ప్రయత్నం మనదాయం. నిరసనీయ మయినదే. ఆంధ్రలో హోమియోపతి వైద్యం, దానికి సంబంధించిన సమస్యలను అధ్యయనం చేయ మొదలుపెట్టడం చాల సంతోషించాల్సిన విషయం. వారి దృష్టికి ఇంకను కొన్ని విషయాలు రావలసి యున్నవి.

'సమధు మాత్రం, అతిమాత్రం, రక్తపోటు, గుండెజబ్బు [హార్ట్] మొదలగు వ్యాధులకు [illegible] లక్షణాలు [illegible] ప్రకారం ఉంది"..... 'ఈ వైద్య విధానాన్ని మంచిగా భావించే వారు లేకపోలేదు. దీనికి కారణం—విజ్ఞానశాస్త్రం, పైన్న గూర్చి ఏమీ తెలియనివారు, వివిధ కార్యాలయాలలో పనిచేసే గుమాస్తాలు, ఉద్యోగులు 'నిండి మిడి హోమియోపతి వైద్య విజ్ఞానంలో [illegible] సేవడం వలన, సంబరపడి గారిలో [illegible] అందరికీ అర్థమవుతుంది. పెద్ద డిగ్రీలు ఉన్నా, చిన్న సర్టిఫికేట్లు ఉన్నా, సేవ చేద్దామనే ఉత్సుకత ఉన్నా, సరి అయిన హోమియోపతి విజ్ఞానం లేక పోతే రోగులకు విముక్తి ఎలా సిద్ధిస్తుంది?

నిప్పుమీద నూనెను పోసినట్లుగా, హోమియో వైద్యంపై సహజమయిన ద్వేషలేక, పరిస్థితిని ప్రభావపరచని, వేరే వైద్య విధానాలలో సీట్లు దొరకక, తెలివి తెలియని వయస్సులో హోమియో వైద్య విద్యలో కాలపెట్టి, "అవసరమైనంత మేరకు పరిశోధనశాలగాని, గ్రంథాలయ వసతి గాని, అవసరాలను తీర్చు వైద్యశాలగాని" లేని కళాశాలల్లో చదివి, పట్టం పుచ్చుకొని, బయటపడి బతుకుతెరువు కోసం రకరకాల వైద్య విధానాలను హోమియో వైద్య విధానంలో మిళితం చేసి వైద్యం చేస్తున్నవారు, పెద్ద పెద్ద డిగ్రీలు పెట్టుకుని క్షుణ్ణమైన, సంక్లిష్టమయిన కాన్సర్, డయాబిటిస్, ఉబ్బసము వయం చేయుటకు వీలుగాని దశలో ఉన్న పోలియో మొదలగు వ్యాధులను మనకయినంగా నయం చేస్తామని బిజంధూరాలు వేయించుకొంటూ అమాయక జనాన్ని దోచుకొంటున్న వైద్య శిఖామణులు హెచ్చుగ హోమియోపతి వైద్యంపై అపోహలు కలుగజేస్తున్నారు. ఈమధ్య యాలు కుమార్‌గారి దృష్టికి రాకపోవడం శోచనీయం.

విజ్ఞానశాస్త్రంపై నమ్మకంగా హోమియోపతి వైద్య విధాత డా. హానిమన్ ప్రతిపాదించిన హోమియోపతి వైద్య సూత్రాన్ని పరిక్రమ విధానంలో ఈ విధంగా ఉటంకించారు. సామాన్య సిద్ధాంతమనగా— ఒక అస్వస్థతయుక్తమయిన స్థితిలో ఆరోగ్యవంతుడిలో జనింపజేయు లక్షణాలన్నవి అది అస్వస్థతను సూక్ష్మదారమంలో ఆ లక్షణము లనే నయమగు చేయుగలవు". ఈ విధంగా సూత్రీకరించడానికి కారణము వారు పై నుదహరించిన కళాశాల వాతావరణ పట్టుగా లభించాయి.

హోమియోపతి వైద్య విధానంపై ఇతరవైద్య విధానములవారు పెద్ద ఎత్తున దండయాత్ర సాగిస్తున్న యీ రోజులలో, హోమియో వైద్య విధానపై ఆదరమున్న ఒకరి నొకరు పోలిక పేసుకోవడం, హేమరపరుచుకోవడం భయం కాదనిపిస్తుంది.

హోమియోపతి వైద్య విధానంపై ఇతరవైద్య విధానములవారు పెద్ద ఎత్తున దండయాత్ర సాగిస్తున్న యీ రోజులలో, హోమియో వైద్య విధానపై ఆదరమున్న ఒకరి నొకరు పోలిక పేసుకోవడం, హేమరపరుచుకోవడం భయం కాదనిపిస్తుంది.

హోమియోపతి వైద్యం, ది హోమియోపతిక్ మెడికల్ పబ్లిషర్స్ పి లిమిటెడ్, వీరాల శాఖ, చీరాల— 523 155.

ఢిల్లీ సమీపంలో స్వల్ప భూకంపం

న్యూఢిల్లీ, ఆగస్టు 29 : ఢిల్లీకి వాయువ్యంగా 70 కి.మీ.ల దూరంలో స్వల్పంగా భూకంపం సంభవించింది.

మనసీనిమాలు

మన సినిమాలు శీర్షికక్రింద ప్రచురించిన లేఖలు ప్రచురిస్తే వారికి ఇన్నున్న పారితోషికం బదులుగా ఇకపై ఒక నెల రోజుల పాటు ఆంధ్రపత్రిక దినపత్రిక సంపుటాలు

తీర్పులు కూడా పాటలలో?

మన చిత్రాలలో కామెడీట్రాక్ పాత్రలు విశ్వసనీయంగా చిత్రీకరిస్తున్నారు. ఇక జడ్జీలను కూడా మన తీర్పులను పాట రూపములో బయటపెట్టేట్లుగా చిత్రీకరిస్తారేమో అని భయపడుతుంటే నా విశ్వాసాన్ని నిజం చేశారు.

కవిత్రయ కాండ

యామిజాల పద్మనాభస్వామి

33వ సం.

దేవగంధర్వ పుత్రేభ్య
వానరేభ్యః కామరూపిభిః
దివ్య మాల్యాంబర ధరైః
శోభితాం ప్రియదర్శనైః 6
[illegible] అక్కడక్కడ దేవజాతి యువకులు కూడా తిరుగాడుతున్నారు. అమ్యమైన పరిమళం దివ్యమైన వస్త్రాలు ధరించిన వారులు కొందరు ఉన్నారు. కుబేరుడు ఇంపుగానే ఉన్నారు. అందరు కామరూపులే.

చక్రనారు పద్మానాం
గంధర్వాణాం మహాత్మనాం
వ్యోమ్నోపి మహాపుణ్యాం 7
మహాత్మా రాజుగారు పాంచాల సుందరి కుంతో అగరు పొగలో, పద్మ పరిమళముతో గుమగుమలాడుచున్నాడు. అలాగే వివిధ మధ్యపానీయాల వాసనలతో మార్గమంతా నిండిపోయిస్తాయి.

వింధ్య పర్వతగిరి ప్రఖ్యః
ప్రాసాదైర్లోకిక భూషితః
దదర్శగిరి పద్మస్థ
నిజలాన్పుత్ర రామవః 8
మేడంకి వింధ్య పేరు గిరులలో పోటీ పెట్టుకుంటున్నాయి. అవి కూడా ఎన్నో అంతస్తులు కలవి. కొండ చరియలుంచి రాజభవనాన్ని నెలకట్టేట్లు స్వచ్ఛ స్ఫటిక పంకాశాలు.

అంబరస్య గృహం రమ్యం గృహేలు
[illegible]

1. వరకట్నం : అదపిల్లను కట్టు ప్రతిభంగ్రహించుటలేదు
2. పర్యాంతరపు వివాహం : పర్యాంతర వివాహం చేసుకున్న వారిని సమాజం గౌరవించదు.
3. ప్రేమవివాహాలు ప్రేమించి వివాహం చేసుకున్నవారు సుఖపడుదురు నా అభిప్రాయం.
4. నేటి సినిమాలు ప్రజలకు 3 గంటలసేపు బాధలోకంలో తీసుకెళ్లేవి.
5. నా అభిమాన నటుడు [illegible]
6. నాకు అభిమాన నటుడు వడాల రామకృష్ణ, రాజమహేంద్రి
7. దేవుడు మానవుడే
8. మన పవలు విచిత్రాకారంగా ఉండాలి
9. నా అభిమాన పరకయుత్రి [illegible] రెడ్డి సులోచన
10. నా అభిమాన రచయిత యండమూరి వీరేంద్రనాథ్
11. నేటి రాజకీయాలు వ్యక్తిపూజ్యం
12. నా అభిమాన రాజకీయ నాయకురాలు రాజమాత విజయరాజేంద్రియా
13. నా అభిమాన రాజకీయ నాయకుడు ఎం. వెంకయ్యనాయుడు ఎం. ఎల్. ఏ
14. నేటి వెలలు : అంతరిక్షయాత్రం చేస్తున్నాయి.
15 నేటి విద్య : నిరక్షరాస్య మంత్రులు ఉన్నంతకాలం విద్య గతి లేనట్లే!

అవధానం సుబ్బలక్ష్మి,
రాజమహేంద్ర.

1. వరకట్నం : అదపిల్లను కట్టు ప్రతిభంగ్రహించుటలేదు
2. పర్యాంతరపు వివాహం : పర్యాంతర వివాహం చేసుకున్న వారిని సమాజం గౌరవించదు.
3 ప్రేమవివాహాలు ప్రేమించి వివాహం చేసుకున్నవారు సుఖపడుదురు నా అభిప్రాయం.
4 నేటి సినిమాలు ప్రజలకు 3 గంటలసేపు బాధలోకంలో తీసుకెళ్లేవి.
5 నా అభిమాన నటి శ్రీదేవి
6 నాకు అభిమాన నటుడు మోహన్‌బాబు
7 దేవుడు అనుదలో తోడుపడే మంచి గుణములు గల ప్రతి మనిషి దేవుడే అంటాను
8 మన బట్టలు చేయడం కాలక్షేపానికి మానుకోవడం పనికిరాదు
9 నా అభిమాన రచయిత్రి శ్రీమతి యద్దనపూడి సులోచన రాణి.
10. ఇబ్బందులు [illegible] వారి చేయడం
11 నేటి రాజకీయాలు ప్రజలను ముంచివేస్తున్నవి జాగ్రత్త.
12. నా అభిమాన రాజకీయ నాయకురాలు : శ్రీమతి సరోజినీనాయుడు
13. రాజకీయ నాయకుడు : దేశంలో అభివృద్ధిరంగాలలో అభివృద్ధిపొందేటట్లు చేసి, దేశాన్ని క్రమశిక్షణతో పాలించే వారెవరైనా నాకభిమాన రాజకీయ నాయకుడే.
14. నేటి వెలలు : జీవానికి అంటుతున్నవి.

[illegible], గుంటూరు

విద్యున్నాదేశ్చ సంపతో
సౌర్యాక్షస్య హనూమతః
వీరబాహో మృదుబాహో
పర్యవ మహాత్మనః 10
కుముదస్య సుషేణస్య
తార జాంబవతోస్తథా
దధి పద్మస్య నీలస్య
సుషేణస్య సుపేత్రయోః 11
ప్రతిపాంశు సుపేత్రయోః
రాజమార్గే మహాత్మనాం
దధ్యు గృహముఖ్యాని
మహాపురాణి లక్ష్మణః 12

ఆ మేడలు దిట్టమైన పునాదులతో ఉన్న పెద్ద పెద్ద కుటీరాలు రాజమార్గములో వాటిలోపల్లో పెద్దం పెద్దపెద్ద ఇళ్ళు చూడాలుండక్కడ.

అంగద, మైంద, ద్వివిదుల అందమైన పెద్ద పెద్ద కుటీరాలు నీలుడు యశవాక్కుల మేడలు శుభ నిర్వాణాది సంపాతుల భవనాలు, హనూమదాదులు మహాబలు సూర్యాక్షుల మందు పార్శ్వాలు, వలకుముద సుషేణ తార, జాంబవంతుల గృహ ప్రాంతాలు, నీలదధి ముఖ, సుపాటల మనోత్రాంత గృహాలు వాస్తుశాస్త్ర మర్యాదకి ప్రతిబింబాల్లాగా ఉన్నాయి. వాటిని వింతగా చూస్తూ వెళ్తున్నాడు లక్ష్మణుడు.

లోతూ, వెడల్పు ఎక్కువగా ఉన్న పునాదులపై చిక్కని సున్నముతో కట్టిన దిట్టమైన పూల [చెక్కుసున్నం] కలిపి కనుక అని మహా సౌదాలు]

(సశేషం)

[illegible]

30-8-1981 ఆదివారం
శక సం. 1903 భాద్రపదం—8

★ మేషం : ఆదాయం గిట్ట దిన్నం. అప్పులు పరిహారం కాగలవు. రాజకీయంగా క్రీడారంగ పరంగా మేలు చేకూరుతున్నదని గ్రహించాలి. కుటుంబంగా జరగవలసిన విషయాలలో జాప్యం జరుగుతుంది.

★ వృషభం : శిక్షణానికి అవకాశమున్న దినమే అయినా, ఏదో ఎక్కడలో జోక్యం కలుగకుండకొంటలు, చిన్న ప్రయాణం కూడా చేయవలసిన పరిస్థితులుంటాయి.

★ మిథునం : బంధువులు ఇంటికొరకాలు. మిత్ర సహాయం అందగల దినం. ఏదో విధంగా ఆర్థిక లాభం చేకూరగల దినం. మొగమాటానికి తావివ్వరాని దినం. ఆరోగ్యలోపం ఏర్పడుతుందేమో!

★ కర్కాటకం : రాజకీయంగా కొందరు ప్రయాణంమవుతారు. కొందరకు భూమి విషయాన్ని తగ్గాలి ఏర్పడే అవకాశముంది. ఎంత కాంతగా వ్యవహరిస్తే అంతమంచిది.

★ సింహం : ఋణప్రదాతలు [illegible] నుచున్ని. తోడివారితో అనవసరంగా [illegible] ఏర్పడే అవకాశం కూడా లేకపోలేదు. [illegible] గా నుండవలెను.

★ కన్య : [illegible]

★ తుల : దూర ప్రయాణ సన్నాహాలు ఉంటుంది. కొందరకు రాజకీయంగా పదవి అనుకూలత సంప్రాప్తించగలదనే వార్త వింటారు. వృత్తి విషయాలలో ఎంతో శ్రద్ధ వహించవలసిన దినం.

★ వృశ్చికం : మీ వ్యవహారాలు సజావుగా జరిగిపోతాయని గ్రహించగలరు. చేతి కందవలసిన ధనం సమయానికి అందగల అవకాశం ఉన్నది. పుణ్యకార్యానుకూలత ఏర్పడగలదు.

★ ధనుస్సు : దూర ప్రయాణం చేయుటకు అందు లాభించును, రాజకీయంగా మేలు చేకూరుట క్రీడారంగంలో అభివృద్ధి కలుగుట అవకాశాలుండుట చాలమంది విషయాలలో చెప్పవచ్చు.

★ మకరం : మీ వ్యవహారాలు సజావుగా సాగిపోవుటలో లోపం లేదు. మీకు ధనానికి అవకాశం లేకపోలేదు. మీకున్న శక్తి [illegible] అవకాశాలు ఏర్పడే అవకాశముంది. [illegible] గలదు.

★ కుంభం : అభివృద్ధికరమైన, దూర కార్యాచరణం రాజకీయంగా మేలు [illegible] గుట, [illegible] చెప్పగల [illegible] ఏర్పడగలదు. [illegible] గలదు.

★ మీనం : ఋణప్రదాతలు [illegible] తగ్గగా సంచరించాలి. వయసు మీరినవారు ఆరోగ్యవిషయంలో, ప్రయాణాలలో జాగ్రత్తలు వహించాలి.

అన్ని పాఠశాలలో విద్యార్థులకు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 29 :

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు జరపడం అన్ని పాఠశాలలలోనే తప్పనిసరి చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఎ. మదన్‌మోహన్ సూచించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, రాష్ట్ర బ్రాంచ్ సంస్థ కలసి నిర్వహిస్తున్న జంట నగరాలలో పాఠశాలలో దంత ఆరోగ్య విద్యావ్యాప్తి పథకానికి శనివారం ఉదయం ఆయన ప్రారంభోత్సవం చేశారు.

దంత ఆరోగ్య విద్యావ్యాప్తి పథకాలను గ్రామీణ ప్రాంతాలలో కూడా విస్తృతంగా నిర్వహించాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఆరోగ్య సంస్థ తిత్మానం మేరకు కార్యక్రమంలో భాగంగా 000 నాటికి అందరికీ ఆరోగ్యం ... ప్రైవేట్, స్వచ్ఛంద సంస్థల సహకారం విశేషంగా అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు.

నల్లకుంట రాష్ట్ర విద్యాశాఖమంత్రి శ్రీ భవనం వెంకట్‌రాంరెడ్డి అధ్యక్షత వహిస్తూ, పాఠశాల, కళాశాలల పాఠ్యాంశాలలో దంతరక్షణ విద్యకు తగిన ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఇంటర్మీడియట్ వృత్తి విద్యాతరగతులలో దంత పరిశుభ్రత, దంతరక్షణ సాంకేతిక పరిజ్ఞానం అనే రెండు కోర్సులను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. పాఠశాల ఆరోగ్య కేంద్రాలతో కలసి క్లాస్ట్ పామోలిన్ లాంటి సంస్థలు పని చేయాలని ఆయన కోరారు.

భారత దంతవైద్యులసంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ బి. శ్రీరామమూర్తి మాట్లాడుతూ, జంటనగరాలలోని పాఠశాల విద్యార్థులు 65,000 మందికి దంత రక్షణ విద్య నేర్పనున్నట్లు చెప్పారు.

వైద్యవిద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి. ఎస్. ఆర్. కె. హరినాథ్, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ పి. ఆదినారాయణ కూడా ప్రసంగించారు. రాష్ట్ర దంత వైద్యుల త్రివేణి సంఘం కార్యదర్శి డాక్టర్ ఎస్. పి. రావు పాల్గొన్నారు.

కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీకాకుళంలో జూనియర్ కాలేజి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 29 :

శ్రీకాకుళం పట్టణంలో శ్రీ విద్యా సంవత్సరం నుంచి ప్రత్యేకంగా జూనియర్ కళాశాల ప్రారంభించడానికి శ్రీకాకుళం విద్యా ట్రస్టుకు రాష్ట్రప్రభుత్వం అనుమతించింది. ఐదారేళ్లుగా డిగ్రీ కళాశాలతో నిమిత్తం లేకుండా వేరుగా జూనియర్ కళాశాల ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

జూ. కళాశాల స్థాపనకు అంగీకరించిన విద్యామంత్రి శ్రీ భవనం వెంకట్‌రాంకు శ్రీకాకుళం విద్యా ట్రస్టు కార్యదర్శి కుమారి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రధానితో ఒవైసి చర్చలు

హైదరాబాదు, ఆగస్టు 29

అఖిల భారత మజ్లిస్—ఇ—ఇత్తిహాదుల్ ముసల్మాన్ అధ్యక్షులు శ్రీ సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసి ఢిల్లీలో ప్రధానమంత్రి శ్రీమతి గాంధిని కలుసుకొని, హైదరాబాదు వచ్చారు. ఆయనతోపాటు శాసనసభ్యులు శ్రీ బకీర్ కూడా ఉన్నారు.

శ్రీమతి గాంధీతో ఆయన ఇటీవల పాత బస్తీలో చెలరేగినమత కలహాలనుగూర్చి ప్రస్తావించి, ఆమెకు ఒక మెమొరాండమ్ సమర్పించారు.

శ్రీ ఒవైసి ఢిల్లీలో ఉండగా శ్రీమతి గాంధి ఆయన రెండోసారి పార్లమెంటులోని తమ చాంబర్లకి పిలిపించి వివరాలు తెలుసుకున్నారు. శ్రీ ఒవైసి హోం శాఖ మంత్రి శ్రీ జయిల్‌సింగ్‌ను, ఇతర కేంద్ర మంత్రులను, నాయకులను కలుసుకున్నారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు:— అమావాస్య చంద్రుడు— సంధ్య—35, శ్రీదేవి, రుద్రతాండవం— మీనాసత్యం 70. అత్తగారిపెత్తనం—సుదర్శన్ 35, అలంకార్, శేషమహల్. రగిలే జ్వాల— సుదర్శన్ 70, రాజేశ్వర్. నేను మా ఆవిడ— దేవి 70, అంజలి. సప్తపది — సంగం. జీవిత తరంగ— వెంకటేశ్వర, అజంతా. రాజేకాసుల రంగమ్మ— అప్సర. గడుసరి అత్త సొగసరి కోడలు— బసంత్. విశ్వరూపం — ప్రభాత్ 70. అగ్నిదేవత— తారకరామా, చిత్రాణి. సీతాకోక చిలుక— శాంతి, హరిశ్చంద్రుడు—శారద. రామదండు— సాగర్. శంకరాభరణం— రీగల్. న్యాయం కావాలి— నర్తకి. ప్రేమకానుక—సెలెక్ట్.

హిందీ:— దర్‌ద్— ఫర్‌హాన్ 70, అల్కా, శాన్, శోభన, శ్రీరమణ 70, శ్రీనివాస 35. ఇన్సీబాత్— నవ్‌రంగ్, మంజు. లావారిస్— సంతోష్ 70, గోకుల్, ఆనంద్, పద్మావతి, రామ్. జంజీర్— సంధ్య 70. కస్మెనాడే— ప్రభాత్ 35. జ్యోతి— మినీ ప్యాలెస్. దిన్‌వాన్— దిల్‌షాద్. ఘోరి— వినల్. సురక్షా— స్టెర్లింగ్ 35. ది బట్లింగ్ ట్రబుల్— వెంకట రమణ 70. నసీబ్— జుబ్లీ, ప్రకాశ్. నూరీ— అంబ 70. పునర్— సప్న 35. సిల్‌సిలా— మహేశ్వరి, సూరజ్, కోనార్క్ 70. ప్రతిజ్ఞ— అశోక్. ది టయిస్— జియా. బాంబే టు గోవా— ఆశా. హమ్ సే బడ్కర్ కౌన్— రామకృష్ణ 35. బాబీ— పారడైజ్. వక్త్— సుజాత. లవ్ స్టోరీ— రామకృష్ణ 70. ధర్మాత్ము— అత. ... ప్రేమ— మీనాక్షి. బులంది— రాజా డీలక్స్. ఏక్ దుజే కేలియే — రాయల్, నటరాజ. అప్నాఖాన్— ప్రభాత్.

ఇంగ్లీషు:— నైట్స్ ఎరవుండ్ ది వరల్డ్— విక్రాంతి. దిబాల్డిమోర్‌బుల్లెట్ — సంగీత్ 70. జాన్— పరమేశ్వరి 35. షార్క్స్ కేవ్— లిబర్టీ. ది ఫైనల్ కౌంట్‌డవున్— మరావతి 70. నైట్‌మూవ్స్ — సహిత్ 35. ఎలిన్— కిమోర్. ది థర్టీనైన్ స్టెప్స్— స్కైలైన్. ర్యాలీ— ప్రజా. కావాన్ గో వకాంస్— టివోలి. పాపిల్లాన్— సుభాష్.

మలయాళం:— సెక్స్ నైట్స్—డ్రీం లాండ్. మూర్కన్— లైట్ హౌస్.

ఉదయం సినిమాలు

తెలుగు:— రుద్రతాండవం— వర మేశ్వరి, నటరాజ. సీతాకోక చిలుక — పారడైజ్. సంధ్యారాగం—సుదర్శన్ 70. రగిలేజ్వాల— లతగాజుల కిష్టయ్య— ప్రభాత్ 35. లక్షాధికారి—సుభాష్. జంటలోకం— వెంకటేశ్. అజంతా. మనుగీతం— సుదర్శన్ 35. పాడి పంటలు— బసంత్. మంత్రశక్తి దైవశక్తి— సంగం, రాజేశ్వర్. అమావాస్య చంద్రుడు— అమరావతి 70, అంజలి. శివ్వీర మహిమ— సత్య. రాజేకాసుల రంగమ్మ— వెంకట రమణ 70. గుడిలేటిపాలకథ— శాంతి మోహనగళకు మోహనగాడు — శ్రీమోర్ దరాబాల్లోడు — దేవి 70. అజాతశత్రు. అపనిందలు— జగత్. భలే మోహనగాడు— పద్మావతి. పాండవ వనవాసం— సంధ్య70. పిడుగురాముడు — విక్రాంతి. పరమానందయ్య శిష్యుల కథ— గోకుల్.

హిందీ:— ఇర్సీ సీ బాత్— మహేశ్వరి 70. దర్‌ద్— సంగీత్ 70. జవానీ కీ భూల్— రాజా డీలక్స్. వజర్—ఏ— ఇస్టార్— సప్న 35. చక్ర— మూరజ. సిరిసిరిమువ్వ— మంజు. చక్‌దేమే బడ్దారీ— ప్రకాశ్. హంకదం— ఆనంద్. ఇన్‌సాఫ్ కీతరాజు— సంతోష్ 70. జజబాత్ — రాయల్. రాకీ— జుబ్లీ. కృష్ణ— షహిన్. ఆఖరిదాహ్ — దిల్‌షాద్.

ఇంగ్లీషు:— ఇంటర్నేషనల్ వెల్‌నెట్— సంగీత్ (1—45) ప్రెగ్నెన్సీ అండ్ చైల్డ్ బర్త్— ప్రభాత్ 70.

కన్నడ:— సంగీత్— సాగర్

తమిళం:— కలాతూన్— స్టార్. లాయిటు సీధనమ్ — టివోలి.

మలయాళం సెక్సీ లిస్— లిబర్టీ. సెక్స్‌నైట్స్ — అశోక్.

రాష్ట్ర యువజన కాంగ్రెస్ (ఐ) నాయకులు శ్రీయుతులు ఎస్ చంద్రశేఖర్ (ఎం.ఎల్.ఏ), గౌతమ్ జైన్, కె. ప్రేమకుమార్, జి. నరసింగరావు, అశోక్ సింగ్, సురందర్ రెడ్డి, అహ్మద్ షరీఫ్, రవీందర్, యాదవ్ రెడ్డి న్యూఢిల్లీలో శ్రీ రాజీవ్ గాంధి (ఎం.పి.) ని కలుసుకున్నప్పటి చిత్రం.

...ట్లు పెంచాలని పరగలు. ...మ్మం విద్యార్థుల ఊరేగింపులు

వరంగల్, ఆగస్టు 29:

...కళాశాలకు సొంత భవన నిర్మాణానికు స్థలం కేటాయించాలనీ, విద్యుదుం జరిగేంతవరకు టి.టి.డి. ...లోని షెడ్లలో కళాశాలను నడపాలనీ, ...ం ఉన్న 40 సీట్లను 70 సీట్లకు ...లన్, కంప్యూటర్ సెంటర్‌గా పాటుపడు ... విద్యార్థులకు సీట్లు లభించేయాలనీ ... ప్రస్తుతం వరంగల్ డిగ్రీ కళాశాలకు 300 మంది విద్యార్థులు పూరే ... వెళ్లి సాంకేతిక విద్యాశాఖ మంత్రి ... హయగ్రీవాచారికీ, జిల్లా కలెక్టర్ ...రెడ్డికి మెమొరాండం సమర్పించారు.

మంత్రి శ్రీహయగ్రీవాచారి, కలెక్టర్ విద్యార్థుల కోర్కెలను సానుభూతితో పరిశీలిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. హి. స.

ఖ మ్మ ం లో

కళాశాలలో సీట్లు పెంపుదల చేయాలి అని కోరుతూ ఖమ్మం పట్టణంలో ఉన్న లిటిల్ జూనియర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు తరగతులు బహిష్కరించి వూరేగింపు జరిపారు.

ఈ వూరేగింపులో ఎ.బి.విపి., పి.డి.ఎస్. యు., ఎస్.ఎస్.ఇ., ఎ ఐ.యస్.ఎఫ్. సంబంధించిన విద్యార్థులు ఉన్నారని ఆ విద్యార్థి సంఘ నాయకుడు శ్రీ పి. రావు పేర్కొన్నారు.

చదువుకొనే వారికి విద్యా సదుపాయం కలుగలేని ప్రభుత్వం రాజీనామా చేయాలని ఆయన అభిప్రాయపడ్డ

యర్ ఇంటర్‌లో 1000 మంది, డిగ్రీ 500 మంది విద్యార్థులు సీట్లు లభించ ఆయోమయావస్థలో వున్నారనీ కాపుప్రభుత్వం వెంటనే తగు నిర్ణయం తీసుకోవాలనీ శ్రీ రంగారావు ప్రభుత్వానికి విజ్ఞప్తిశారు. హి. స.

...లా రాష్ట్రంలో రాత్రికళ ...లాగా తిరగవచ్చు: ఘోష్

... విభాగం ... ఆంధ్రప్రదేశ్ ... పోలీసు శాఖ ... ఉన్నత విద్యా ... శ్రీ శరణ్ ఘోష్ చెప్పారు. ... విశేషంలలో నూట్లాడుతూ, ... ఉన్న ... పోలీసులు ... పేరుతో అరాయకులను ... వారని తమ రాష్ట్రంలో అటు ... సంఘటన లేమీ జరుగలేదని ... అన్నారు.

... వామపక్ష ప్రభుత్వం ... పరిపాలన పూర్తి చేసి నాలుగేళ్ల ... పూర్తి చేసి నాలుగేళ్ల ... ఉత్సవాలలో పాల్గొనడానికి ... ఇక్కడికి వచ్చారు.

... స్వభావం కలిగిన విద్యార్థులు ... వామపక్ష ప్రభుత్వం పాలనలో ... విశ్వాసంగా వున్నారని, శ్రీ ఘోష్ చెప్పారు.

... జాతీయ పత్రికల మా రాష్ట్రంలో ... ఉద్యమాలు నడుపుతోన్నట్టు ... ఉత్పాతాలు జరుగుతోన్నట్టు. ... చీకటి పడ్డాక బయటికి రావడానికి జనం భయపడ నవసరం లేదు అని ఆయన అన్నారు.

వామపక్ష ప్రభుత్వం స్వాతంత్ర్యాన్ని నిర్వీర్యం చేయడం పోరాటం జరుపుతోంది. భూసంస్కరణలు అమలు పరుస్తోంది. భూముల రికార్డులలో కవులదార్ల పేర్లు కూడా నమోదు చేయించాం. 197... జూన్ నాటికి నాలుగు లక్షల మంది కవులదార్ల పేర్లు మాత్రమే రికార్డులలో వుండేవి. ఇది ఈ నాలుగేళ్లలో ... లక్షలకు పెరిగింది అని ఆయన అన్నారు.

చిన్నరైతులకు, కవులదార్లకు ఇచ్చే పరిమిత ఆర్థిక సహాయం అలవడానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో, ఇవాళ కనీస వేతనం రు. 9.10 చొప్పున బతకలేని పరిస్థితి నానాటికీ తీవ్రమవుతోందని ఆయన తెలిపారు.

గ్రామీణ ప్రాంతాలలో కూడా రాష్ట్రప్రభుత్వం అనేక సంస్కరణలను ప్రవేశపెట్టిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ సంస్థలలోనూ ప్రభుత్వ సహకార సంస్థలలోనూ హాయ్యర్ కండిషన్స్ వరకూ ఉచితంగా విద్య అందించడం జరుగుతోందని ఆయన తెలిపారు.

విజయవాడ, విశాఖపట్నంలో వామపక్ష ప్రజాస్వామ్య శక్తులు వాస్తవంలోకానికి రావాలంటే కమ్యూనిజం ఒక్కటే మార్గమని నిరూపించాయని ఆయన అన్నారు.

విశాఖపట్నంలోని వామపక్ష ప్రజాస్వామ్య శక్తులు విజయవాడవారిని అనుసరించి పోటీకోవాలని ఆయన అన్నారు.

అగోలాలో దక్షిణాఫ్రికా సేనల దారుణాలు: మండలిలో ఫిర్యాదు

న్యూయార్క్, ఆగస్టు 29:

దక్షిణాఫ్రికా సేనలు పెద్ద ఎత్తున ... ఉత్తర ప్రవేశించాలని, వెంటనే ... కోవాలని అంగోలా ప్రతినిధి ... ఐక్యరాజ్యసమితికి విజ్ఞప్తి చేశారు. ... దక్షిణాఫ్రికా సైనిక శక్తిని ఎదుర్కొనేందుకు అంగోలాకు, ఇతర సరిహద్దు దేశాలకు రక్షణ అవసరమని ఆయన అన్నారు.

... అంగోలా ప్రభుత్వం ... పరిస్థితి దారితీసిన సందర్భాలు ... ఆయన తెలిపారు. దక్షిణాఫ్రికా ... సేనలు ... ఇవ్వాలని కోరుతూ, దక్షిణాఫ్రికా దురాక్రమణం నుంచి రక్షణకు అంగోలాకు, పొరుగు దేశాలకు సమితి సహాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

దక్షిణాఫ్రికా చర్యలవల్ల ప్రపంచ శాంతికి ప్రమాదం ఏర్పడిందని ఆయన అన్నారు.

మండలి సభ్యులు అనేక గంటలపాటు అంతరంగిక చర్చలు జరిపినా, అంగోలా పరిస్థితిపై ఒక తీర్మానానికి రాలేకపోయారు.

అంగోలా ప్రతినిధి చెప్పారు.

అంగోలా దక్షిణ ప్రాంతంలో 170 కిలోమీటర్ల లోపలికి దక్షిణాఫ్రికా సేనలు ప్రవేశించాయని ఆయన తెలిపారు. దక్షిణాఫ్రికా తన సేనలు తక్షణం బహిరంగా ఉపసంహరించుకోవాలని కోరుతూ, దక్షిణాఫ్రికా దురాక్రమణం నుంచి రక్షణకు అంగోలాకు, పొరుగు దేశాలకు సమితి సహాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అంగోలాలోని దక్షిణాఫ్రికా సేనల ఉపసంహరణకు అమెరికా ప్రతినిధి డేవిడ్ మాండు చేశారు కాని అన్ని పక్షాలూ దురాక్రమణ్యానికి స్వస్తి చెప్పాలని మండలి కోరాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

అంగోలా నుంచి

రాజధాని వార్తలు

హెచ్. ఎం. టి. నాటకోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 28:

హెచ్. ఎం. టి. వాచ్ ఫైన్ లక్స్ సొసైటీ 5వ రాష్ట్ర స్థాయి నాటకోత్సవాలు 1981 డిసెంబరు ఆఖరు వారంలో హెచ్-యు-టి. ఆడిటోరియంలో నిర్వహించనున్నది.

ఈ క్రింది బహుమతులు వుంటాయి. ఉత్తమ ప్రదర్శన: [నాటకం] రూ. 1500, నాటిక: 800, ద్వితీయ ఉత్తమ ప్రదర్శన [నాటకం] రూ. 1000, నాటిక: 600. ఉత్తమ రచన [నాటకం] : రూ. 116. నాటిక: 116. ఇవిగాక ప్రత్యేక బహుమతులు వుంటాయి.

జంట నగరాలనుండి ఎన్నికైన ప్రతి నాటకానికి రూ. 400, నాటికకు రూ. 250. ఇతర నగరాలనుండి ఎన్నికైన ప్రతి నాటకానికి రూ. 500, నాటికకు రూ. 350 ఇస్తారు.

పార్టీ చేసే ఎంట్రీ ఫీజులు లక్షాయిరు 2 x రీతి రోజు చైర్మన్, హెచ్. యం. టి. వాచ్, ఫైన్ లక్స్ సొసైటీ, హైదరాబాదు — 500 854

వివాహ వేదిక

వెలమ నాయుళ్ల కులంలో (గౌరవనీయులు కుటుంబానికి తెరిచిన) సాహిత్య రంగంలో కొంత పేరున్న వంశం పక్షంగా వుండేయువతికి చదువు, మంచి ఉద్యోగం ఉన్న 37సం. వరుడు కావాలి. కమ్మ లేక వడ్డ వెలమ కులానికు చెందినవారు (హిందువుల గౌరవనీయకుటుంబాల్లో) సాహిత్యరంగంలో ప్రవేశం ఉన్నవారుగానీ, సాహితీవరుల కుటుంబంలో సాహిత్యాభిలాష కల వ్యక్తిగాని (వ్యాపారదృష్టి లేనిదై) ఆంధ్రుడుకావలి. పెళ్ళి మరియు వివాహ ఖర్చు - పరస్పరులకారాదు. రూపాయి కోటలు బాగుండాలి (విశాఖపట్నం, కృష్ణా జిల్లాలో ఉద్యోగం చేస్తున్న వాళ్లకు ప్రాధాన్యత ఇవ్వబడును) వివరములతో వ్రాయండి బాక్సు నెం. 3119.

ఆంధ్రపత్రిక, విజయవాడ—3.

కార్వాన్ లో ఆంధ్రాబాంకు స్థాపన

కార్వాన్‌లో ఆంధ్రా బాంకు ప్రధానికి బాలకృష్ణ కార్పొరేటర్ శ్రీ ఎ. స్వామిరాధారెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. జంట నగరాలలో ఇది 41 వ శాఖ.

శ్రీ స్వామిరాధారెడ్డి ఈ సందర్భంగా ప్రసంగిస్తూ వ్యాపారులకు మాత్రమేకాక ఈ ప్రాంతంలోని బలహీన వర్గాలవారిలో ఎంతో అన్ని వర్గాలవారి అవసరాలను తీర్చగలిగే విధంగా వాస్తవ్యక్తం చేశారు.

రీజియన్ మేనేజరు [హైదరాబాద్] శ్రీ కె. నారాయణమూర్తి బ్రాంచి మేనేజరు శ్రీ ఎం. ఎస్. షాదిక్ అతిథులకు స్వాగతం చెప్పారు.

[illegible] కార్యదర్శి, ప్రభుత్వ [illegible] ఎం. ఎస్. ఎస్. ఆంధ్రా బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. అరవిందరెడ్డి, శ్రీ టి. శ్రీనివాసరావు, హైదరాబాద్ జోన్ అసిస్టెంట్ జనరల్ మేనేజరు శ్రీ బి. వామి కొండారెడ్డి, అసిస్టెంట్ జనరల్ మేనేజరు శ్రీ పై. మందరబాబు ఇతర బ్రాంచీల మేనేజర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రకాశం జయంతి

ఆంధ్ర జాతిపిత సంఘం ఆవరణలో బాలుర ఈనెల 25న ప్రకాశం పంతులుగారి ప్రకాశం జయంతి జరిపారు. శ్రీమతి గంగారాజు సభాధ్యక్షత వహించారు. తొలుత, అన్నయ్య శ్రీ రామచంద్రరావు స్వాగతం చెప్పారు.

బాలవికాస్ బాలలు, సెవన్ వెండర్స్ బాలలు ఘట్టాన్ని నల్లకొండలతో ప్రదర్శించారు. కొన్ని నృత్యాలు కూడా ప్రదర్శించారు. అన్నయ్య, ఆంధ్ర జేబురిపై ప్రవాసి ప్రవాసిపాటలు బాలలు బృందగానం చేశారు.

ప్రజాతంత్ర యువజన సమాఖ్య మోహిదీపట్నం శాఖ

ప్రజాతంత్ర యువజన సమాఖ్య మోహిదీపట్నంశాఖ సమావేశంలో క్రింది వారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు. శ్రీ ఇ. జగన్ మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీ పి. కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి: శ్రీ వి. సుబ్బారావు సంయుక్త ప్రధాన కార్యదర్శి: శ్రీ టి. వెంకటేశ్వరరావు, కోశాధికారి: శ్రీ వి. అంజలిరావు, సభ్యులు: శ్రీ యు. పి. పుల్లయ్య, అప్పయ్య, పి. గోపాలరావు జోగిరాజు, పి. వి. రాజు

చివరకు: సభ్యుల సమక్షంలో శ్రీ పెదమ నానాయుడు [డి. వై. ఎస్. వి. సి. అధ్యక్షులు] ప్రసంగించారు.

బళ్లారి రాఘవ తపాల బిళ్ల

హైదరాబాదు, ఆగస్టు 29:

ఆంధ్రనాటక రంగ పితామహుడైన కీ. శే. బళ్లారి రాఘవగారి తపాలా బిళ్లను వచ్చే అక్టోబరు నెలలో విడుదల చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించినదని ఆంధ్రనాటక అకాడమీ అధ్యక్షులు శ్రీమతి జమున తెలియజేశారు.

నాటకరంగ వ్యాప్తి కొరకు రాష్ట్రం నలుమూలలా నాటక సభలను ఏర్పాటు చేయనున్నట్లు అకాడమీ నిర్ణయం మేరకు ఏర్పాటుచేసే పెద్దలందరూ నాటక సభ. ప్రారంభోత్సవ సభలో [illegible] శ్రీమతి జమున ఈ విషయం [illegible]

కీ. శే. రాఘవగారి తపాలా బిళ్లను విడుదల చేసేందుకు కేంద్ర [illegible] వ్యవహారాల శాఖామంత్రి శ్రీ సి. ఎం. స్టీఫెన్ వస్తున్నారని కూడా ఆమె తెలిపారు.

తమిళనాడుల నాటక సంఘాలు బాగా అభివృద్ధి చెంది సినిమాలతో పోటీపడుతున్నాయనీ, ఏమం కూడా అదేవిధంగా హైదరాబాదు తెలుగువారికి మాధ్యమపట్టణమనీ, పన్నెండు వందల సంవత్సరాల కాలంలో కోల్పోయిన తెలుగదనాన్ని ఈ నగరానికి ఇవ్వలేక పోతున్నామనీ, ఈ విషయంలో ఎంతో మంది ఎన్నో రకాలుగా శ్రమించి నప్పటికీ తెలుగు సంస్కృతిని, సాంప్రదాయాన్ని ఈ నగరానికి ఇవ్వలేకపోతున్నామని శ్రీ కొండయ్య తమ విచారాన్ని వ్యక్తం చేశారు.

నాటకాల ద్వారా కొంత ప్రయత్నం చేస్తే ఆ దిశగా పూర్తి కాకపోయినా విశ్వాసం తన కున్నదనీ, అందులో హైదరాబాదు నాటక సభకు అధ్యక్షునిగా వుండేందుకు సమ్మతించానని అయన తెలియచేశారు. నాటకరంగాన్ని విస్తృతపరచేందుకు దమ్ము మరియాన్ని చేయాల్సి వలసిన అవసరమున్నదనీ, అందుకు ప్రభుత్వం పైనే ఆధారపడవలసిన పరిస్థితి వుందనీ అన్నారు.

వాటినిధులు సేకరణ అంత కష్టమైనదనీ కాదనీ చిత్రశిల్పి, సచిత్ర దేశయం అన్నవి రెండు వుంటే చాలునని ఆయన పేర్కొన్నారు.

తరువాత శ్రీ దివాకర్ల వెంకటావధాని ఉపన్యసించారు. (పి. వ)

రంగారెడ్డి జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజిలో అవకతవకలు

హైదరాబాదు, ఆగస్టు 29 :

రంగారెడ్డి జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజిలో ఇతర రాష్ట్రాల వ్యక్తులు కూడా తప్పుడ్డపత్రాలను సమర్పించి పనులు చేసుకోడం వల్ల జిల్లాలోని యువకులకు అన్యాయం జరుగుతున్నదని జిల్లా జనతా యువజన కార్యదర్శి ఆరోపించింది.

జిల్లా జనతా యువజన కార్యదర్శి అధ్యక్షుడు శ్రీ ఎస్. ధర్మారెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగిన మార్చ కార్యవర్గం ఈ మేరకు ఒక తీర్మానం చేస్తూ, ఎక్స్చేంజి అవకతవకలపై దర్యాప్తుకు ఒక విచారణ కమిటీని వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

అధికారులపై వాస్తవాలు తెలుసుకొని గట్టి చర్యలు తీసుకోవాలని మార్చ డిమాండ్ చేసింది.

జిల్లాలోని జూనియర్, డిగ్రీ కళాశాలలో సీట్లు పెంచాలనీ కూడా మార్చ విజ్ఞప్తి చేసింది.

జూనియర్ కళాశాల ఎన్నికలలో మార్చ భారతీయ విద్యార్థి మార్చ పోటీ పోటీ చేయటానికి నిర్ణయించింది.

సూర్యాపేట సమితిలో వరికి అగ్గితెగులు : సమితి ఆందోళన

సూర్యాపేట, ఆగస్టు 29:

సూర్యాపేట పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం స్థానిసంస్థల సభ్యులన్న సంఘాల అధ్యక్షులను ఎన్నుకోవటంకన్న సమితి అధ్యక్షులు శ్రీ కట్టూరి రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. సభ్యులను ఎన్నుకునే బదులు పాటించవలసిన విధానాలను శ్రీ ఎం. నారాయణ సమితి అధ్యక్షులు తెలియజేసారు. తర్వాత సభ్యులు స్థానిసంస్థల సంఘాలు [illegible] శ్రీ సి. జానకి రాం రెడ్డి, పిన్నారుపాకెం సర్పంచుల సంఘం, స్థానిసంస్థల సంఘం [illegible] శ్రీ డి. గోపాల్ సర్పంచు నర్సింహపురం, వల్లన్న స్థానిసంస్థల సంఘం సంఘానికు శ్రీ [illegible] సత్యనారాయణ, పి తిర్మలాపాడు సర్పంచు మొదలైనవారు. వేరే ఎత్తిచూపిన రాసందున సమితి స్థానిసంస్థల సంఘం అధ్యక్షులు అధ్యక్షులుగా ఎన్నికైనట్లు ప్రకటించారు. తర్వాత ప్రత్యేక సమావేశము నిర్వహించి, సమితి ఎమిలోయ్‌మెంటు ఎవరు చేయలేదు? సమితిలో ఈ సంవత్సరము ఎన్నుడు పెసలు, పేరు పెగు పైర్లు వేసారనియు, ప్రతి గ్రామంలో వరి [illegible] తెగుళ్ళపై పుట్టిన అగ్గి తెగులు [illegible] పాడయిపోతున్నదనియు, సస్య రక్షణ పంటలు, ముఖ్య ప్రతిపాదనలపై చర్చలు జరుగుచున్నవనియు రైతులకు సస్యరక్షణ పంటలు మొదలు తక్కువని రుణాలపై ఇచ్చి పైర్లను కాపాడుటలేదనియు రాసారు స్పందించు తీర్మానం ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించారు. కరువు పరిస్థితులలో రైతులు పంటకొన్నపాట భాగ్యమనుండగా మార్కెట్టులకు తమకు వెళ్ళితే రిజర్వేషన్ క్రింద ఇస్తాకు కిలో తీసుకుంటున్నారనియు ఒక్కటి ఎద్దుతిని ఎత్తి వేయాలనియు సభ్యులు ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లవలసినదిగా కోరినారు. కంట్రోలు బియ్యం గ్రామాలకు సప్లయి అగుట లేదనియు, కిరసన్ దొరకక వెనుకబడిన ప్రజలు [illegible] గురి అవుతున్నారనియు, ప్రతి గ్రామములో ప్రభుత్వం చవుకరకాణములు తెరుచుటకు కోరినారు.

రంగారెడ్డి, మెదక్ జిల్లాలలో వెట్టిచాకిరి

న్యూఢిల్లీ, ఆగస్టు 29 :

నాలుగు రాష్ట్రాలలోని ఐదు జిల్లాలలో వెట్టిచాకిరి నుండి విముక్తి, వెట్టిచాకిరిని నిర్మించే కార్యక్రమం అనేవి కేంద్రీకరించిన అధ్యయన బృందాలు కనుగొన్నవనని ప్రణాళికాశాఖామంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ శ్రీమతి సరోజ ఖుర్దేకు రాజ్యసభలో ప్రశ్నకు లిఖితంగా సమాధానమిచ్చారు.

ఆ జిల్లాల పేర్లు : కోటా [రాజస్థాన్], రంగారెడ్డి, మెదక్ [ఆంధ్రప్రదేశ్], సంబల్ [బీహార్], కోరపుట్ [ఒరిస్సా]

ప్రధానితో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రతినిధుల సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 29

కాసు సభ్యుడు శ్రీ ఎస్. చంద్రశేఖర్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువజన కాంగ్రెసు [ఐ] సభ్యులు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని అమె నివాసంలో గురువారంనాడు కలుసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో 25 అంశాల ఆర్థిక కార్యక్రమంపై ప్రచురించిన ఒక పుస్తకాన్ని వారు అమెకు బహూకరించారు.

ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం 20 అంశాలు, 5 సూత్రాల కార్యక్రమాలను పటిష్టంగాను, అవిశోధాన్యాలలోను అమలు పరుస్తున్నట్లు వారు అమెకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పంటల భీమా పథకం గురించి కూడా శ్రీమతి గాంధీకి తెలియజేశారు.

గ్రామాలలో ఎల్. ఐ. సి. ఆఫీసుల స్థాపనకు చైర్మన్ సూచన

అనంతపురం, ఆగస్టు 29:

గ్రామీణ ప్రాంతాలలో జీవితబీమా సంస్థ కార్యాలయాలు లేవని, అందువల్ల సంస్థ ఏజెంట్లు తమ ఆఫీసులను ఆ ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని జీవిత బీమా సంస్థ అధ్యక్షుడు శ్రీ జి. ఆర్. జోషి సూచించారు.

అనంతపురంలో జీవిత ఏజెంట్ల డివిజనల్ మేనేజర్ల క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ అయన ఎల్. ఐ. సి. గ్రూపు నిర్మాణ పథకాన్ని ప్రోత్సహించాలని కోరారు. నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. జీవారావు మాట్లాడుతూ దేశంలో వివిధ రంగాలలో సాంకేతిక మార్పులు వచ్చాయన్నారు. ఎల్. ఐ. సి. లో కంప్యూటర్ల పద్ధతిని ప్రవేశపెట్టాలని కోరారు. ఎల్. ఐ. సి. ఏజెంట్లు శ్రీవరదా సుబ్రమణి, శ్రీ ఎస్. కృష్ణమూర్తి, శ్రీ పి. ఎస్. శర్మ కూడా ప్రసంగించారు. డివిజనల్ మేనేజర్ల క్లబ్‌లో సభ్యుల సంఖ్య పెంచాలని అడిషనల్ జనరల్ మేనేజరు శ్రీ ఎస్. కన్యాకుమార్ విజ్ఞప్తి చేశారు.

అనంతరం శ్రీ జోషి ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. వ్యాపారంలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన 13 మంది ఏజెంట్లను అయన సమ్మోంటోలు బహూకరించారు. అసిస్టెంట్ డివిజనల్ మేనేజరు శ్రీ సీతారామరాజు వందన సమర్పణచేశారు. (స్వ. వి.)

మతం మార్చిడి నిరోధానికి అర్. ఎస్. ఎస్. కార్యక్రమం

న, ఆగస్టు 29:

విదేశీ ధనం [illegible] ఉన్నదని నుత మార్చిడులను అరికట్టడానికి అర్. ఎస్. ఎస్. ప్రతిశాఖ ఒక గ్రామంచొప్పున తమకొక సేవా కార్యక్రమాలు చేపట్టాలని అర్. ఎస్. ఎస్. ప్రాంత ప్రచారక శ్రీ సోంపల్లి సోమయ్య విజ్ఞప్తి చేశారు.

ఇటీవల జనగాం పట్టణంలో రక్షా బంధన్ కార్యక్రమం సందర్భంగా ప్రసంగిస్తూ, దేశంలో ప్రస్తుతం మత మార్పిడులు ఎరిస్థితులు నుంచి హిందూ సమాజాన్ని రక్షించాలంటే ప్రతిరోజువు సమాజం కోసం పాటుపడాల్సి వుందని అయన అన్నారు.

రక్షాబంధన్ సందర్భంగా జనగాం తాలూకాలోని గ్రామాలకు అర్. ఎస్. ఎస్. కార్యకర్తలు వెళ్ళి అందరికీ రక్షా కట్టి, రక్షాబంధన్ సందేశాలు సందేశాలు [illegible]

★ పోలీసు అధికారిపై కాల్పులు

మధ్యప్రదేశ్‌లోని గుణాలో పూర్ పోలీసు స్టేషన్‌కు చెందిన ఒక ఇన్ స్పెక్టర్ రుంపై పేలుస్తూ జాబితాకు చెందిన ఒక వ్యక్తి నగర మధ్యలో ఇనం కిట్టిరిని తిరిగే [illegible] కాల్పులు జరిపారు. డి. ఎస్. రాజపుత్ అనే ఆ ఇన్‌స్పెక్టరు అధికార పక్షంలో మోటారు సైకిలుపై గస్తీ తిరుగుతూండగా ఇది జరిగిందని పోలీసులన్నారు.

అయనకు తలపై గాయాలు తగిలాయి. ఇప్పుడాయన ఆస్పత్రిలో కోలుకొంటున్నాడు. ప్రమాదకరస్థితి తప్పింది.

నిందితుడు ఇటీవలనే జాతీయ భద్రతా చట్టంక్రింద అరెస్టయి విడుదలయినాడు. అతడు జేబులో నుండి కత్తి కూడా తీశడని, అయితే ఇనం తుపాకి ముట్టి అయనకు పట్టుకున్నాడని పోలీసులు తెప్పారు. అతడు అరెస్టు చేయబడ్డాడు.

★ జైల్లో 'వర్గ' వివక్షత రద్దు

మధ్యప్రదేశ్ సెంట్రల్ జైళ్లలో 'క్లాసు' విధానం రద్దు చేయబడింది. ఖయిదీలందరు ఒకే 'క్లాసు' క్రింది పరిగణింపబడాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.

శిక్ష పడిన నారిని ఇంతవరకు సాంఘిక ప్రతిపత్తి బట్టి ఎ, బి, సి క్లాసులుగా పరిగణించి వసతులు కల్పించే వారని, ఇప్పుడంతా ఒకటే నని సెంట్రల్ జైళ్ల ఎస్. పి., శ్రీ బి. ఎం. తివారి విలేకర్లకు చెప్పారు.

అయితే నిదానంలో ఉన్నవారి విషయంలోను రాజకీయ ఖయిదీల విషయంలోను వెసుకటి వారిదారి పరిస్థితి సౌకర్యాలు కొనసాగుతాయి అని అయన అన్నారు.

★ హంపి శిల్పాలకు పొగ ముప్పు

హంపి శిల్పాలకు [illegible] ఉక్కు కర్మాగారం నుండి వెడలే పొగవల్ల నష్టం జరుగవచ్చునని పురాతన్వ శాఖ ప్రతినిధి అన్నారు.

హంపి పునరుద్ధరణకై కృషి చేయటం ప్రభుత్వం ఏర్పరచిన దృష్టి తాత్కాలికంగా తొలి సమావేశంలో ఈ సమస్య ఏర్పడినదని అయన అన్నారు. ఆగస్టు 29వ ఉదయం ఈ సమావేశాన్ని కేంద్ర యాత్రిక శాఖామంత్రి శ్రీ ఎ. పి. శర్మ ప్రారంభిస్తారు.

బేలూరు స్టీలుపు కర్మాగారం నుండి వెలువడే కలుషిత పదార్థాల వల్ల చెన్నకేశవ స్వామి అలయ శిల్పాలు దెబ్బ తింటాయని రాష్ట్ర ప్రభుత్వం ఆ ఫ్యాక్టరీని చేరే పోకుండా తరలించాలని అదేశించిందని అయన చెప్పారు.

★ కోడిగుడ్లు తింటే గుండె జబ్బులు

కోడిగుడ్లు తినడం ఆరోగ్యానికి మంచిదికాదు! గుడ్లు ఆరోగ్యానికి హానికలిగిస్తాయి. ఎక్కువ గుడ్లలో నాలుగు గ్రాముల కొలెస్ట్రాల్ ఉంటుంది. ఈ పదార్థాలు గుండె, మెదడు, మూత్రపిండాలకు సంబంధించిన రోగాలకు, పిత్తాశయంలో రాళ్లు ఏర్పడడానికి కారణమవుతుంది.

గుడ్లు తిన్నప్పుడు రక్తంలో కొలెస్ట్రాల్ పెరుగుతుంది. పిత్తాశయంలో రాళ్లు చేరడానికి, అంతర రోగాలు రావడానికి అవకాశాలు పెరుగుతాయి.

గుడ్లలో పూడే కొవ్వుపదార్థాలు లోపల బాగాలన్నింటికీ హానికరమైనవి. దీనివల్ల ఎక్కువగా అనే వ్యాధి వస్తుంది. ఇంగ్లాండ్‌కు చెందిన డాక్టర్ రాల్ఫ్ గ్రాస్ తాజా గుడ్లలోని తెల్లసొనను ఆ తుంపులకు తినిపిస్తే వాటికి చర్మశోగలు, పక్షవాతం వచ్చాయి.

కోడిగుడ్లలో ఫాస్ఫారస్ అధికంగా ఉంటుంది. అందువల్ల అధిక మనుషుల సమాజానికు కాదనిపిలుపులేదు.

ఇంగ్లాండ్‌కు చెందిన డాక్టర్ రాల్ఫ్ గ్రాస్, ప్రొఫెసర్ ఇర్విన్ డేవిడ్‌సన్ పరిశోధనలు చేసి ఈ విషయాలు తెలియచేశారు.

★ తీగెలతో రంపపు

మామూలుగా తొలుత లోపలి తీగెను తయారు చేసి దాన్ని పట్టుకుని ఆ తర్వాత పేకులను గొన్నాడని చరిత్రకారులు విశ్వసిస్తున్నారు. కంచు, రాగి, బంగారు తీగెలతో అల్లికనమూనా వుంటాయి. తీగెలు తయారు చేయడం పూర్తిగా తెలుసు.

ఈ వాడు తీగె చివరి విధంగా పెనిగిపోయింది. సరిలాలోపలు తీగెలతో అల్లికుక్కు తాళ్లు వేలాడే వంతెనలు అనిమన్నాయి. క్రేన్లలో తాళ్లు అత్యంత ముఖ్యమైనవి.

మాగ్నిటోడార్స్‌ల లోపలు తీగెల పరిశోధన ఎక్కువ చేయటం వల్ల ఇంతకు ముందు ఇవి ఎలా తయారయ్యాయి అనే విషయం తెలియకపోయింది. ఈ రకంగా తయారీకి మంగోలు తెగ జాతివారు. దీనివలన ఇక్కువ దాన్ని పెంచిపోయింది. పాలరాళ్ల వార్లలో తాళ్లు పగలగొట్టడానికి ఉపయోగించేవారని నిశ్చయించుకున్నారు. ఇలా అల్ల తాళ్లతో రంపం తయారుకు వారోక విధమైన రూపాలుంటాయి. ఈ రంపం తయారీకి మంగోలు తెగ జాతివారు. దీనివలన ఇక్కువ దాన్ని పెంచిపోయింది. పాలరాళ్ల వార్లలో తాళ్లు పగలగొట్టడానికి ఉపయోగిస్తారు. ఈ కొత్తరకం రంపపు ఆధి కారికం గా ఉపయోగించబడుతున్నాయి.

గిద్దలూరు ప్రాంతంలో వరాడు లారీల దోపిడి

ఒంగోలు, ఆగస్టు 29 : గిద్దలూరుకు 12 కి.మీ. మీటర్ల దూరాన గల పాతనూతలపాడు వద్ద 7గురు వ్యక్తులు మూడు లారీలను అడ్డగించి 10 వేల రూపాయల నగదును దోచుకున్నారు. ఎలా తెల 24వ తేదీ తెల్లవారు రుమాయి పండ్యాల నుండి కంబం వెడుతున్న లారీ లారీని ఏడుగురు వ్యక్తులు మూకుమ్మడిగా అడ్డగించి లారీ ఎక్కి పాతనూతలపాడు వరకు ప్రయాణం చేసి పాతనూతలపాడు వద్ద లారీని ఆపి లారీ డ్రైవరును బెదిరించి ఆతని వద్ద నుండి రూ. 550 లు సొమ్ము దోచుకోవడం జరిగింది. అదే సమయానికి ఎదురుగా వస్తున్నట్టు తెంకు లారీలను కూడా లారీని రోడ్డుకు అడ్డుపెట్టి ఒక లారీ డ్రైవరు వద్ద 3,300 రూపాయలు, తెంకన లారీ వారి వద్ద కు 11,050 రూపాయలను దోచుకుని వారి వద్ద గల తెంకు చేతి గడియారాలను లాక్కోవటం జరిగింది. ఈ ఏడుగురు వ్యక్తులు ప్రయాణికులు లిఫ్టులు అడిగి ఎక్కి పాతనూతలపాడు వరకు ప్రయాణం చేసి దిగిపోవటం జరిగిందని తెలుస్తున్నది కంబం పోలీసువారు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

బెంగాల్ విలుపుపై లోక్ సభలో ఘర్షణ

న్యూఢిల్లీ, ఆగస్టు 29:

పశ్చిమ 11 వ తేదీన 'బెంగాల్‌బంద్' కు అధికారంలోనున్న వామపక్ష ఫ్రంట్ విలువు ఇవ్వడంపై కాంగ్రెస్ (ఐ) సభ్యులు బుధవారంనాడు లోకసభలో సి.పి.ఐ, సి.పి.ఎం. (రాం) సభ్యులతో ఘర్షణపడ్డారు.

'బెంగాల్ బంద్'నుదిలి హోంమంత్రి ప్రకటన చేయాలని కాంగ్రెస్ (ఐ) సభ్యుడు శ్రీ కె. కె. తివారి స్పీకర్ శ్రీ బలరామ్ జఖర్‌ను కోరారు. 'బెంగాల్ బంద్' కు విలువు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధం అని శ్రీ తివారి ఆరోపించారు.

సభలో ఈ అంశం ప్రస్తావించడానికి సి.పి.ఐ. సభ్యుడు శ్రీ రామ్ అవతార్ శాస్త్రి, సి.పి.ఎం. (రాం) శ్రీ కె.సి. పాల్గార్ అభ్యంతరం తెలిపారు.

జగన్నాథ గుట్టపై సంగమేశ్వర ఆలయం నిర్మాణం

కర్నూలు, ఆగస్టు 29:

శ్రీశైలం జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు క్రింద మునిగిపోయే పురాతనమైన రూపాల సంగమేశ్వర దేవాలయాన్ని కర్నూలుకు 8 కి. మీ. దూరంలోని జగన్నాథగుట్టపై నిర్మించనున్నట్లు దేవాదాయ శాఖామంత్రి శ్రీ పి. వి. చక్రపాణి ఇక్కడి విలేకరులకు తెలిపారు. ఈ దేవాలయ నిర్మాణానికి రాష్ట్ర పర్యాటక శాఖ డిప్యూటీ కార్యదర్శి సంఘం అంగీకరించిందని అయన చెప్పారు.

కర్నూలులోని 10 ఎకరాల స్థలంలో పురాతన్వ ప్రదర్శనశాలనిర్మించబడుతుందని, శ్రీశైలం ప్రాజెక్టు క్రింద మునిగిపోయే దేవాలయాలలోని చిత్రాల ఫోటోగ్రఫీలు, శిల్పాలు, బిల్లరీ సేకరించిన ఇతర పురాతన వస్తువులను కూడా ఈ ప్రదర్శన శాలలో భద్రపరచబడుతాయని అయన తెలిపారు.

కర్నూలు హాస్టళ్లలో అన్నంలో తేళ్లు, జిట్టలు

కర్నూలు, ఆగస్టు 29:

కర్నూలులో బి. కాంప్‌లో వెనుకబడిన తరగతుల విద్యార్థులకు చెందిన ఒకటవ, రెండవ, మూడవ హాస్టల్‌లో ఉన్న బాలురకోసం వండిన అన్నంలో తేళ్లు, జిట్టలు, పేకులు వచ్చినట్లు ఈ హాస్టల్స్ విద్యార్థులు తహసీల్దారుకు తెలిపారు. హాస్టల్స్ పర్యటించిన తహసీల్దార్ శ్రీ కె. సత్యనారాయణ హాటాత్తుగా తనిఖీచేశారు. రాత్రిపూట పేకే చెప్పుకున్నట్లు. ఈ తనిఖీలో చాలా విషయాలు బయటపడ్డాయి.

హాస్టల్స్ లోపలు చిన్నగా బస్తాలు, నిలువుండు, కట్టెలు, హాస్టల్స్‌లోనే రవాణా అవుతాయని పిల్లలు చెప్పారు. ఒకటవ హాస్టల్ వార్డెన్ అన్నం సరిగా పెట్టడం లేదనీ, అనేక 14వ తేదీ రాత్రి అన్నం తక్కువ కావడంవల్ల ఇబ్బందిపడ్డామనీ పిల్లలు ఎప్పటి ఉన్నారనీ విద్యార్థులు చెప్పారు.

ఇక నోట్‌పుస్తకాలు, మూడు 18 నోట్ పుస్తకాలు ఇచ్చి, తర్వాత ఆఫీసరుగారు తెమ్మన్నారని తిరిగి అందరినుంచీ 8 పుస్తకాల వంతున వాపసు తీసుకొన్నారనీ పిల్లలు చెప్పారు.

తహసీల్దారు తనిఖీలో కొన్నిచోట్ల రాని నోటుబుక్కులు, పాఠ్యపుస్తకాలు వార్డెన్ ఆఫీసు గదిలో దొరికాయి.

హాస్టల్స్ పిల్లలు తమ బాధలను కలెక్టర్ శ్రీ టి. మునిరత్నంకు విన్నవించగా, అయన వెంటనే కల్పించుకొని తహసీల్దారు శ్రీ సత్యనారాయణను, పౌరసరఫా ఇన్‌స్పెక్టర్ శ్రీ సుల్తాన్‌ను ఆకస్మికంగా హాస్టల్స్‌ను తనిఖీ చేయడానికి పంపారు. ఈ మేరకు దాదాపు అనేక తనకలు బయట పడ్డాయని తహసీల్దారు తెలిపారు. ఈ రెండు హాస్టల్స్‌లోను పిల్లలు కోసం తెప్పించిన బట్టలను పిల్లలకు ఇవ్వడంలేదనీ, బట్టలు పోయి హాస్టల్‌లో రెండు గదులు, వంట గది కటిక చీకటిగా ఉన్నాయని కూడా అయన చెప్పారు.

తనిఖీ తర్వాత అయన హాస్టల్స్ తనకాలను దొంగిన పుస్తకాలను తీసుకు వెళ్లినట్లు తెలిసింది. రెండవ హాస్టల్ వార్డెన్‌ను కలెక్టర్ సస్పెండ్ చేశారు. హాస్టల్స్‌పైన జరుగుతున్న దర్యాప్తు జరుపవలసినదిగా ఆర్. డి. ఓ. ను కలెక్టర్ ఆదేశించారు.

—— : o : ——

పశువుల ఆస్పత్రి ప్రారంభోత్సవం

గిద్దలూరు, ఆగస్టు 29:

రాష్ట్రములో మొదటి [illegible] జనవరి మొదలవుతుంది. [illegible] 50 కోట్ల రూపాయలతో [illegible] నిర్మించనున్నట్లు ఎశాసనసభ్యుడు [illegible] తెలియజేశారు.

సి. వి. సుబ్బన్న సన్మానం

అనంతపురం, [illegible]

కర్ణాటక విశ్వవిద్యాలయం [illegible] అనే అంశంపై [illegible] డాక్టరేట్ పట్టాను పొందిన సుబ్బన్న అనాధానికి [illegible] వారు ఇటీవల ఘనంగా [illegible] ఈ సందర్భంగా [illegible] కృష్ణమాచార్య [illegible] లేని పాండిత్యంతోపాటు [illegible] సుబ్బన్న వంటి [illegible] కున్నారు. డాక్టరేట్ [illegible] నన్ను సూచించగా [illegible] శ్రీకృష్ణదేవరాయ [illegible] విజిటింగ్ ప్రొఫెసర్ [illegible] గౌరవించాల్సిన [illegible] ఉన్నదన్నారు.

సగవల్లి ఇంటర్ [illegible] స్వామి గౌడ్ శ్రీ [illegible] కప్పి సన్మానించారు. [illegible] కార్యదర్శి శ్రీ [illegible] సమర్పణ గావించారు.

మధ్యప్రదేశ్ ఉపఎన్నిక బి. జె. పి. అభ్యర్థి రాష్ట్రపతి [illegible]

మధ్యప్రదేశ్ [illegible] సభ్యులు, తాసిల్దార్ [illegible] వెళ్లి రాష్ట్ర [illegible] వారు చేసిన [illegible] రణ జరపాలని రాష్ట్రపతి [illegible] చ్చారు.

ఆర్డినెన్స్ [illegible] యంత్రాంగం [illegible] రాలనను [illegible] వంచుతామని [illegible] పతి [illegible] చట్టాలు [illegible] కోరినట్లు తెలియజేశారు.

పోలీసు కాల్పులలో విద్యార్థి మృతి: 8 మందికి గాయా[illegible]

అలహాబాద్, ఆగస్టు 2[illegible]

ఇప్పటికు 40కిలో మీటర్ల దూరం [illegible] అన్నవూర్ డిగ్రీ కాలేజీవద్ద [illegible] జరుపుతున్న విద్యార్థులపై పోలీసులు కాల్పులు జరిపారు. పరిణామంగా ఒక విద్యార్థి చనిపోయాడు. మరో 8 మంది [illegible] గాయపడ్డారు.

[illegible] ఇంటర్ [illegible] లకు ప్రిన్సిపాల్ గదిలోకి వెళ్లి విద్యార్థి నాయకులను పోలీసులు బయటకు రావలసిందిగా [illegible] పోయిన విద్యార్థులు [illegible] దంలో పోలీసులకు రాళ్లు [illegible]

అమ్మ: బోడి వెధవకు! వీకు తొజ్జ రోజుకి తలబిరుసు ఎక్కువైపోతోంది రా!

బాబు: నీ కొడుకునేకదా!

అమ్మ: అవున్రా! నా కొడుకువే! నా కర్మకొద్దీ పుట్టావ్!

బాబు: నేనూ అదే... అనుకుంటున్నాను!

ఈ తల్లీ కొడుకుల కోస